# సింగిల్ పేజీ కథ

# కనిపించే దైవం

''ఏమి నాన్నొచ్చినట్టున్నా ుగా, నేనడిగిన స్కూటర్ గురించి చెప్పు. నెల రోజుల్లోపల స్కూటర్ కనిపించకపోయిందో నా కంటికి, అప్పుడు చెప్తా నీ పని''




తూ ంతూ తనకి వార్నింగ్ ఇచ్చి దిలోకి పోతున్న భర్త ఉదయ్‌ని దిగులుగా ాస్తుండి పోయింది కవిత. మరుసటి రోజు ఉదయం ''ఏడీ ముసలాడు కొంపదీసి ఊరికి చెక్కే సా ఏంటి?'' అడిగాడు ఉదయ్.

''లేదండి. వాకింగ్‌కెళ్లాడు. ఇ ొచ్చేస్తాడు.''

''ఈ ముసలాడికి మన ఊరే తెలుసు, ఏ గల్లీలోనో తప్పి ోతాడో ఏమో?'' అదేదో జోకైనట్టు కదిలి కదిలి నవ్వాడు ఉదయ్.

కసిగా చూసింది కవిత ''పోన్లే , మా నాన్న తప్పిపోతే మా అమ్మకు నష్టంగాని, మీకేం నష్టం లేదుగా!''

ఉన్నట్టుండి క్రూరంగా మారి యింది ఉదయ్ మొహం. వచ్చి కవిత జుట్టు వడిసి పట్టుకుని వెనక్కి వం ''స్కూటర్ అడక్కపోయావో ఎవరికి ఏం నష్టమో చూపిస్తా'' అన్నాడు.

''ఏమండి, అలా అడగడం త ండి!'' దీనంగా బ్రతిమలా తూ అంది కవిత.''ఏం ఎందుకు తప్పు!''

''మా నాన్నకు తెలియకుండా నన్ను మీరు తీసుకువచ్చేయడం తప్పు కాదా, వాళ్లిష్ట ప్రకారం చేసు కున్న పెళ్లయితే కాస్త నాకు ఏదయినా అడగడానికి బాగుంటుంది. ఇప్పుడేమైనా అడగాలంటే నాకు గిల్టీగా వుంటుంది.''

''తప్పంతా నాదే అన్నట్టు మాట్లాడతావేంటి. నువ్వెందుకు నాతో రావడానికి ఒప్పుకున్నావ్, నువ్వలా నాతో రావడానికి ఒప్పుకోబట్టే ఐదు లక్షల సంబంధం తప్పిపోయింది నాకు. బ్లడీ రాస్కెల్!''

''అయితే ఇప్పుడేమంటారు?'' విసుగ్గా అడిగింది కవిత.

''ఎందుకే అంత విసురు, మొగుడంటే లెక్క లేకుండా పోతోందే నీకు, చీప్‌గా నీతో వచ్చాననేగా ఈ పొగరు. నీకు పనిష్మెంట్ ఏమిటో తెలుసా, రెండు లక్షలడిగి తీసుకురా మీ నాన్ననడిగి, లేకపోతే శాశ్వతంగా విడిపోవడానికి విడాకులేర్పాటు చేస్తాను!'' విసురుగా బైటకెళ్లిపోయాడు ఉదయ్.

భర్త అలా వెళ్లగానే వెనువెంటనే లోనికి అడుగు పెట్టిన తండ్రిని చూసి తడబడింది కవిత. విన్నాడేమో అన్నట్టు తండ్రి వైపు చూసింది.

''పింకీ లేచిందామ్మా!'' అనడిగాడు కుర్చీలో కూలబడుతూ.

''లేదు నాన్నా, ఇంకా లేవలేదు, కాఫీ తెస్తా కూర్చోండి!'' అంటూ లోపలకెళ్లిపోయింది కవిత.

కాఫీ తీసుకొచ్చిన కవితతో అన్నాడు. ''రేపు తప్పకుండా స్కూటర్ పంపిస్తా నమ్మా!'' అని. తమ సంభాషణ అంతా విన్నాడని, అర్థమైపోయింది కవితకు.

ఆయన కాళ్ల మీద పడిపోయింది కవిత కన్నీళ్లతో ''నన్ను క్షమించు నాన్నా, నీ పరువు గురించి కూడా ఆలోచించకుండా ఈ దుర్మార్గుడితో వచ్చాను. నా గురించి నువ్వాలోచించకు నాన్నా. ముందు సునీత పెళ్లి గురించి ఆలోచించండి.''

''హు..ఇంకెక్కడి సునీత? తనూ నీలా తన దారి వెతుక్కుంటూ వెళ్ళిపోయింది''

''నాన్నా..'' చేష్టలుడిగినట్టు నిలిచిపోయింది కవిత. 'చెల్లెలు కూడా తనలా నాన్నకు తలవంపులు తెచ్చిందా?' నమ్మలేకపోయింది. కవిత తండ్రి నీరసంగా ఒక లెటర్ అందించాడు కూతురికి.

''నాన్నకు, సునీత రాయునది. అక్క లేచిపోయిందని నన్ను మీరు అమితమైన కట్టుబాట్లలో ఉంచడం నాకు నచ్చలేదు. అక్కలా నేనూ కోరుకున్న వాడితో సుఖపడాలన్న ఆకాంక్షతో వెళ్లిపోతున్నాను. నన్ను మన్నించండి'' చెల్లెలి అమాయకత్వానికి నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు కవితకి. తను సుఖపడుతుందా? విరక్తిగా నవ్వుకుంది. తండ్రి వైపు చూసింది.

శూన్యంలోకి చూస్తున్న తండ్రి చూపులు కలవరపరచాయి కవితని. ''తనెక్కడుందో తెలుసుకోండి నాన్నా, తనూ నాలాగే బాధపడుతూ ఉండా

సుమారు పది సంవ  రాల నుండి నేను సత్తిబాబు కిరాణా కొట్లో ప  రీ సామాన్లు కొనడం జరుగుతూంది. కా  ాడ టౌన్‌లో ఎన్ని అద్దె కొంపలు మారినా ఏ మ  ాలకు వెళ్ళినా, నేను సత్తిబాబు కొట్లోనే సరుకుల  కొనడం జరుగు తోంది. కొంతమందికైతే నాక  ఆ కిరాణా కొట్లో వాటా వుందేమోనని అనుమ  నం కూడా వచ్చింది. మా ఇద్దరికీ ఒక కిర  ాణా కొట్టు యజమాని కీ, ఒక ఖాతాదారునికి  వున్న సంబంధం కన్నా ఎక్కువ అనుబంధం వు  ందనే చెప్పాలి. అప్పుడప్పుడు నన్ను కొట్లో  గార్చోబెట్టే తను బజారుకు వెళ్ళే వాడు సత్తిబ  ు.

ఒక రోజు నేను కొట్లో క  ర్చుని సత్తిబాబుతో కబుర్లు చెప్తున్నా  ు.

ఒక వ్యక్తి వచ్చాడు. ఆయ  కొట్లో ప్రవేశించ గానే సత్తిబాబు ఎదురు వెళ్ళి  మస్కారం చెప్పా డు. ఆయన చేతిలో సంచి  క్కున్నాడు. మరో చేతిలో వున్న సరుకుల లిస్ట్  క్కున్నాడు. విస్తు పోవడం ఆయన వంతయింది

''సర్ మిమ్మల్ని ఈ పేట  లో చూసినట్లు లేదు కొత్తగా వచ్చారా?'' అన  ్నాడు.


''కొత్తగా ట్రాన్స్‌ఫర్ అయ  వచ్చామండి. పోర్టు లో ఉద్యోగం-'' అన్నాడాయ  న.

''మెయిన్‌రోడ్‌లో హో  ల్ రేట్లలాగే మా కొట్లో రేట్లు వుంటాయండి.  మీరు ఖాతా పెట్టు కోండి'' అంటూ కబుర్లు చె  బుతూ సామాన్ల లిస్ట్ ప్రకారం కట్టేసి సామాన్ల  ు ఆయన సంచి లలో సర్దేశాడు చకచకా.

ఆయన సరుకుల లిస్ట్ ట  ోటల్ సరి చూసు కు  డబ్బు ఇచ్చేసి వెళ్ళిపోయాడు.

వెంటనే నేను- ''సత్తిబాబూ, కందిపప్పు రెం  డు రూపాయలు తగ్గించావు. నూనెలో కిలోకు నా  లుగు రూపాయలు తగ్గించావు. మొత్తం స  రుకుల్లో పదిహేను శాతం తగ్గించావ్. నేను ఇన్ని సం  వత్సరాల నుండి సరుకులు నీ దగ్గర కొంటున్నాను. ఎప్పుడూ కన్సెషన్ ఇవ్వలేదు. ఇదేం న్యాయం'' అన్నాను చిరు కోపంతో.

సత్తిబాబు నా భుజం తట్టి ''గురువుగారూ! కంగారు పడకండి. మొదటిసారి




మన కొట్టుకు వచ్చిన వ్యక్తి మ  ళ్ళీ మళ్ళీ మన కొట్లోకి రావా లంటే, కొన్ని చిట్కాలు పాటించాలి. ఆ చిట్కా ల్లో భాగమే ఇద  ి. చూడండి, ఈయన తప్పని సరిగా నా దగ్గరే ఖాతా పెట్టి సరుకులు కొంటాడు. ఇప్పుడు తగ్గించిన డబ్బుల కన్నా ఎక్కువే వసూలు చేసుకుంటాను, ముందు ముందు-'' అన్నాడు నవ్వుతూ.

''అదేంటి?''

''అదంతే గురువుగారూ. వ్యాపారంలో ఇలాం టివి ఎన్నో వున్నాయి. కాని ఇవి మన ఇద్దరికీ వర్తించవులెండి.'' అంటూ నా భుజాల మీద చేతులు వేసి దగ్గరకు లాక్కున్నంత పని చేశాడు.

**-కె.బి.కృష్ణ (ధవళేశ్వరమ్)**

లని రూలేం లేదుగా'' అనున  యంగా చెప్పింది కవిత తం  డ్రి భుజం మీద చెయ్యేసి. ''నిన్నటి దాకా నేను  అలానే అనుకున్నానమ్మా.  కానీ ఇక్కడ నువ్వెంత సుఖపడుతున్నావో  ర్థమ య్యాకా..''

''తప్పటడుగులు నీ చేతి  సరాతో వేసాం నాన్నా. అందుకే అప్పుడు కిందపడినా దెబ్బలు తగలకుం  డా మీరు పట్టుకోగలిగారు. కాని ఈ రోజు మీరు లేకుండా చూసి తప్పు  డుగులు వేసాం నాన్నా, మమ్మల్నిలాగే గుణపాఠం నేర్చుకోనివ్వండి!''  దృఢంగా అంది కవిత.

''అందుకేనమ్మా, నీకు కనీసం మాట ఓదార్పుగానైనా ఉందామనే ఉద్దేశ్యంతోనే, ఆ కడుపు తీపితోనే నీ ఉనికిని నా అంతట నేను తెలుసుకుని అహం చంపుకుని నీ దగ్గరకు వచ్చి అంతా తెలుసు కోగలిగాను. అలాగే సునీత జాడ తెలియాలని ఆశిస్తున్నాను'' కళ్లల్లో చిప్పిల్లిన కన్నీళ్లను కొనగోటితో తుడిచేసుకుంటూ అన్నాడాయన.

తామెన్ని తప్పులు చేసినా క్షమించేస్తున్న తండ్రిని చూసి 'కనిపెంచే దైవం' అనుకుంది సునీత.

**-కె.లలితారాజ్(ఒంగోలు)**

